# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

## తూర్పు గోదావరి రీజియన్

East Godavari
5536

### S.C.& S.T. LIMITED RECRUITMENT ద్వారా కాంట్రాక్టు డ్రైవర్ల కొరకు ఉద్యోగ ప్రకటన

### (షెడ్యూల్డ్ కులములు మరియు షెడ్యూల్డ్ తెగల అభ్యర్ధుల కొరకు మాత్రమే)

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, తూర్పు గోదావరి రీజియన్‌లో నెలవారి ప్రాతిపదికపై డ్రైవర్ల ఉద్యోగాలకు కాంట్రాక్టు ప్రాతిపదికన తూర్పు గోదావరి రీజియన్‌లో ఉద్యోగ నియామకములు నిర్వహించబడును. ఈ ఉద్యోగ నియామకముల కొరకు షెడ్యూల్డ్ కులములు మరియు షెడ్యూల్డ్ తెగల అభ్యర్ధులనుండి మాత్రమే దరఖాస్తులు కోరబడుచున్నవి. స్థానికులకు మెరిట్‌పై 80% మరియు కంబైండ్ మెరిట్‌పై స్థానికేతరులకు 20% పద్ధతిపై నియామకాలు జరుగును. స్థానికేతరులుగా ఆంధ్రప్రదేశ్‌లోని మిగిలిన 12 జిల్లాల వారిని మాత్రమే పరిగణనలోనికి తీసుకొనబడును.

| బ్యాక్ లాగ్ ఖాళీల సంఖ్య | పురుషులు | మహిళలు |
|---|---|---|
| షెడ్యూల్డ్ కులము | — | 125 |
| షెడ్యూల్డ్ తెగలు | 64 | 57 |

(పైన తెలిపిన ఖాళీల సంఖ్య తాత్కాలికము, అది పెరగవచ్చు లేదా తగ్గవచ్చును)

**కావలసిన అర్హతలు:**

1. వయస్సు 01-07-2016 నాటికి 22 సం.లకు ఎక్కువ మరియు 45 సం. లకు తక్కువ కలిగిన వారై వుండాలి.
2. ఎత్తు 160 సెం.మీ కన్న తక్కువ ఉండరాదు.
3. **విద్యార్హతలు:** తెలుగు లేదా ఉర్దూ చదవడం మరియు వ్రాయడం వచ్చి వుండాలి.
4. **డ్రైవింగ్ లైసెన్స్:**
   ఎంపిక తేది నాటికి అభ్యర్ధులు తప్పనిసరిగా 18 నెలలు తక్కువకాకుండా నిరవధికంగా హెచ్.టి.వి./హెచ్.జి.వి./హెచ్.పి.వి. డ్రైవింగ్ లైసెన్స్ కలిగి వుండాలి.
5. వికలాంగులు ఈ ఉద్యోగమునకు అనర్హులు.
6. **వేతనము:** నెలకు రూ.13,700/-లు కన్సాలిడేటెడ్ వేతనము చెల్లించబడును.
7. **నిర్దిష్ట దరఖాస్తు ఫారములు:**
   అ) ది.08-07-2016 నుండి అన్ని పనిదినములలో ఉదయం గం.10-30ల నుండి సాయంత్రం గం.17-00ల వరకు తూర్పు గోదావరి జిల్లాలోని అన్ని డిపో మేనేజరు వారి కార్యాలయములలో ది.25-07-2016 వరకు ఒక దరఖాస్తుకు రూ.100/-ల నగదు చెల్లించి పొంద వచ్చును. అన్ని విధాల పూర్తి చేసిన దరఖాస్తులను ఏ డిపో మేనేజరు కార్యాలయములో కొనుగోలు చేసినారో, అచ్చటనే ది.25-07-2016 సాయంత్రం గం.17-00ల లోగా అందచేయవలెను.
   ఆ) ఖాళీ దరఖాస్తుల జిరాక్సు కాపి, బయట ఏజన్సీల ద్వారా విక్రయించబడినవి కాని పరిగణలోనికి తీసుకొనబడవు - అట్టివాటిని ఎట్టి పరిస్థితులలోను పరిశీలించ బడవు.
   ఇ) అసంపూర్ణ మరియు ధృవీకరణకు సంబంధించిన పత్రములు జతపర్చని దరఖాస్తులు పరిశీలించ బడవు
   ఈ) ఎంప్లాయిమెంట్ ఎక్సేచేంజివారిచే, ప్రాజెక్ట్ ఆఫీసర్, ఐ.టి.డి.ఎ.రంపచోడవరం వారిచే, స్పాన్సర్ చేయబడిన అభ్యర్ధులు మరియు జిల్లా సైనిక సంక్షేమ బోర్డుచే స్పాన్సర్ చేయబడిన మాజీ సైనిక ఉద్యోగులు (S.C.& S.T.) కూడా పై రుసుము చెల్లించి దరఖాస్తు పొంద వచ్చును.

8. <u>దరఖాస్తుల దాఖలాకు చివరి తేది:</u> అన్నివిధాల పూర్తి చేసిన దరఖాస్తులు స్వీకరించుటకు చివరి తేది: 25-07-2016 సాయంత్రం గం.17-00ల వరకు. చివరి తేది మరియు సమయం ఎట్టి పరిస్థితులలోను పొడిగించబడవు. కావున ముందుగా దరఖాస్తు చేయవలసినదిగాను మరియు ఏవేని జాప్యాలు వగైరాలకు కార్పోరేషన్ బాధ్యత వహించదని గమనించవలసినదిగాను ఔత్సిక అభ్యర్థులకు సూచన.

9. <u>ఎంపిక విధానం:</u> నిర్ణీత తేదిలో (25-07-2016) అందిన దరఖాస్తుల ఆధారముగా శారీరక, సర్టిఫికెట్లు, డ్రైవింగ్ లైసెన్స్ కుల ధృవీకరణ మొదలగు పత్రములు పరిశీలన మరియు డ్రైవింగ్ టెస్టుల ద్వారా ఎంపిక జరుగును. ఎటువంటి కారణములు తెలుపకుండగనే ఏ దశలోనైనా, ఏ సమయంలోనైనా నియామకపు ప్రక్రియ రద్దు చేసే హక్కు సంస్థకు గలదు.

10. <u>దరఖాస్తుకు తప్పని సరిగా జతపర్చవలసిన డాకుమెంట్లు నకళ్ళు:</u>

1. పుట్టిన తేది ధృవపత్రము.
2. విద్యార్హతలుకు సంభందించిన ధృవపత్రములు
3. చదువుకున్న అభ్యర్ధులు Study Certificate 4వ తరగతి నుండి 10వ తరగతివరకు.
4. హెచ్.టి.వి./హెచ్.జి.వి./హెచ్.పి.వి. డ్రైవింగ్ లైసెన్స్ .
5. డ్రైవింగ్ లైసెన్స్ యొక్క **(Genuineness Certificate)** నిర్ధారణ పత్రం సంభందిత రీజనల్ ట్రాన్స్‌పోర్టు అధారిటీ వారిచే జారీ చేయబడినది.
6. శాశ్వత నివాస ధృవపత్రము (Permanent integrated Residencial certificate)
7. పర్మినెంట్ ఇంటిగ్రేటెడ్ కమ్యూనిటీ సర్టిఫికెట్ లేని పక్షంలో 6 నెలలు లోపుగా రెవిన్యూ అధికారులు చే జారీ చేయబడిన కుల ధృవీకరణ పత్రం
8. రెండు పాస్ పోర్టు సైజు ఫోటోలు మరియు స్వంత చిరునామా కలిగిన రూ. 10/-లు పోస్టల్ స్టాంప్ అంటించిన 20" x 10" సెం.మీ సైజు కవర్లు రెండు దరఖాస్తు ఫారంనకు జత చేయాలి.
9. మాజీ సైనికోద్యోగులు డిశ్చార్జ్ సర్టిఫికెటును జత పరచవలెను.
10. ఈ నోటిఫికేషన్ తేదినాటికి (7 సం.ల ముందు నుండి తూర్పు గోదావరి జిల్లాలో నివాసము ఉన్న యెడల) నివాశ ధృవపత్రము సంబందిత ఎం.ఆర్.ఓ/తాహశీల్దారు/ఆర్.డి.ఓ.వారిచే జారీ చేయబడినది.

వివరములకు ఆర్టీసి వెబ్‌సైట్ **http://www.apsrtc.gov.in** లో చూడగలరు మరియు తూర్పు గోదావరి రీజియన్ పరిధిలో గల ఏదైన ఆర్టీసీ డిపో మేనేజరు వారి కార్యాలయములనందు తెలుసుకోనగలరు.

**No.E1/684(2)/2016-RM/EG.**
తేది:28-06-2016.

Sd. X X X
రీజనల్ మేనేజరు
తూర్పు గోదావరి రీజియన్
రాజమహేంద్రవరం

// Attested //
Personnel Officer,
APSRTC: E.G. Region,
Rajahmundry.